https://teluguislam.net



## హదీస్ వివరాల సంక్షిప్త బోధన :

హదీస్ : ప్రవక్త మొహమ్మద్ (సల్లలాహు అలైహివసల్లం) గారి పలుకు లేదా ఆయన యెదుట ఆయన అనుమతి పొందిన పలుకు లేదా కార్యం.

హదీసు ఐదు రకాలు : 1. మర్ఫూ 2. ముతవాతిర్ 3. మౌఖూఫ్ 4. మఖ్తూఅ 5. ఆహాద్

1. మర్ఫూఅ: ఏదైన హదీసును ప్రవక్తగారి సహాబీ (అనుచరుడు) స్వయంగా ప్రవక్త గారి పేరుతో సహా తెలిపితే అది మర్ఫూఅ అవుతుంది.

2. ముతవాతిర్ : ఒక హదీస్ యొక్క ఉల్లేఖకుల సంఖ్య ప్రతికాలంలోను అత్యధికంగా ఉండి వారు అసత్యం పలుకలేనంత అధిక్యతలో ఉంటే ఆ హదీస్ ముతవాతిర్ అవుతుంది.

3. మౌఖూఫ్ : ఎవరైన సహాబీ ప్రవక్తగారి ప్రస్తావన లేకుండనే ఏదైన హదీస్ తెలిపినా లేదా తన అభిప్రాయం వ్యక్తపర్చినా అది మౌఖూఫ్ అవుతుంది.

4. మఖ్తూఅ : ఎవరైనా తాబీ ఈ (ప్రవక్త గారి అనుచరుని శిష్యుడు) ప్రవక్త మరియు సహాబీను ప్రస్తావించకుండ ఏదైన హదీస్ తెలిపిన లేదా తన అభిప్రాయం వ్యక్తపర్చినా అది "మఖ్తూఅ" అవుతుంది.

5. ఆహాద్ : ఒక హదీసును పేర్కొనే వారి సంఖ్య ముతవాతిర్‌ను పేర్కొనే వారి సంఖ్యకంటే తక్కువగా ఉంటే అటువంటి హదీస్‌లు ఆహాద్ అనబడతాయి.

ఆహాద్ ఆరురకాలు : 1. మష్‌హూర్, 2. అజీజ్, 3. గరీబ్, 4. మఖ్బూల్, 5. గైర్ మఖ్బూల్, 6. జఈఫ్

1. మష్‌హూర్ : ఒక హదీస్‌ను పేర్కొనేవారు ప్రతికాలంలోను ఇద్దరికంటె ఎక్కువగా ఉంటే అది మష్‌హూర్ అవుతుంది.
2. అజీజ్ : ఒక హదీస్‌ను పేర్కొనేవారు ఏకాలంలోనైనా కనీసం ఇద్దరుంటే అది అజీజ్ అవుతుంది.
3. గరీబ్ : ఒక హదీస్‌ను పేర్కొనేవారు ఏకాలంలోనైనా ఒక్కరే ఉంటే అది గరీబ్ అనబడుతుంది.
4. మఖ్బూల్ : ఒక హదీస్‌ను పేర్కొనేవారి సత్యసంధత ఆమోదితమై ఉంటే ఆ హదీస్ మక్బూల్ అనబడుతుంది.
5. గైర్‌మఖ్ బూల్ : ఒక హదీస్‌ను పేర్కొనేవారి సత్యసంధత అనుమానాస్పదంగా ఉంటే ఆ హదీస్ గైర్‌మఖ్బూల్ అనబడుతుంది.

6. జఈఫ్ : ఏదైన హదీస్ సహీహ్ మరియు హసన్ హదీసుల నియమాలకు తగనిదై ఉన్న, హదీస్ పేర్కొనేవారి వరుస నుండి ఏ ఒక్కరైన లోపించినా లేదా హదీస్ పేర్కొనే వారిలో ఎవరైనా నిందితుడు ఉన్నా అటువంటి హదీస్ జఈఫ్ (బలహీనమైనది) అనబడుతుంది.

హదీస్ మఖ్బూల్ : రెండు రకాలు. 1. సహీహ్, 2. హసన్.

1. సహీహ్ : ఒక హదీస్‌ను పేర్కొనేవారు నమ్మదగినవారు, దైవభక్తి గలవారు, విశ్వసించ దగినవారు, మంచి జ్ఞాపకశక్తి గలవారై ఉంటే ఆ హదీస్‌ను సహీహ్ అనబడుతుంది.

https://teluguislam.net



2. హసన్ : ఏదైన హదీస్‌ను పేర్కొనేవారు నమ్మదగినవారు, దైవభక్తి గలవారు, విశ్వసించిన వారై ఉండి, వారు జ్ఞాపకశక్తిగలవారై ఉండి జ్ఞాపకశక్తి అంత బాగాలేకపోతే ఆ హదీస్ హసన్ అనబడుతుంది.

స్వసిహ్ ఏడు రకాలు :

1. హదీస్ గ్రంధకర్తలైన బుఖారీ మరియు ముస్లిం ఇద్దరు పేర్కొన్న హదీస్ దీన్ని ముత్తఫిఖ్ అలైహ్ అంటారు. ఇది సర్వసత్య ఉత్తమ హదీస్ అవుతుంది.

2. ఒక్క బుఖారీ మాత్రమే పేర్కొన్న హదీస్

3. ఒక్క ముస్లిం (హదీస్ గ్రంధకర్త ముస్లింగారు) మాత్రమే పేర్కొన్న హదీసు.

4. ఒక హదీసు బుఖారీ మరియు ముస్లిం ఇద్దరి నిబంధనల ప్రకారం దాన్ని వారిద్దరు తప్ప ఇతరులు పేర్కొంటే దాని స్థానం నాలుగు.

5. ఒక హదీస్ బుఖారి నిబంధనల ప్రకారం ఉండి, బుఖారీకాక వేరే ముహద్దిస్ ఎవరైనా దాన్ని పేర్కొంటే అది ఐదవ స్థానానికి చెందినదవుతుంది.

6. ఒక హదీస్ ముస్లిం నిబందనల ప్రకారం ఉండి ముస్లిం గాక వేరే ముహద్దిస్ ఎవరైనా దాన్ని పేర్కొంటే అది ఆరవ స్థానానికి చెందినదవుతుంది.

7. బుఖారీ మరియు ముస్లిం తప్ప ఇతర ముహద్దిస్‌లు బలపర్చి పేర్కొన్న హదీస్ గైర్ మఖ్బూల్ మరియు జఈఫ్ ఒకేరకంలో పేర్కొనబడతాయి. అది ఏడు రకాలు.

1. ముఅల్లఖ్ : ఒక హదీసును పేర్కొనేవారి కాల పరంపరలో ప్రారంభదశలోని వారు లుప్తం చేయబడితే అది ముఅల్లఖ్ అనబడుతుంది.

2. మున్‌ఖతె : ఏదైనా ఒక హదీసును పేర్కొనేవారి కాలపరంపరలో ఒకరు లేదా ఒకని కంటె ఎక్కువమంది వివిధ దశల నుండి గుప్తం చేయబడితే ఆ హదీస్ మున్‌ఖతె అనబడుతుంది.

3. ముర్సల్ : ఏదైనా హదీస్‌ను పేర్కొనేవారి కాలపరంపరలో చివరి గుప్తం చేస్తే, అనగా సహాబా గారి ప్రస్తావన లేకుండానే హదీస్ పేర్కొంటే అది ముర్సల్ అవుతుంది.

4. ముఅజల్ : ఏదైన హదీస్‌ను పేర్కొనేవారి కాలపరంపరలో మధ్యనుండి కనీసం ఇద్దరు లేదా ఎక్కువమంది గుప్తం చేయబడితే అది ముఅజల్ అవుతుంది.

5. మౌజూఅ: ఏదైన హదీసును పేర్కొనేవాడు హదీసుల విషయంలో అసత్యం పలుకువాడని నిరూపించబడితే అతను పేర్కొనే వచనం హదీసె మౌజూఅ అనబడుతుంది.

6. మత్రూక్ : ఎవరైనా హదీసులను పేర్కొనేవాడు అసత్యం పలుకువాడని తెలుసుగాన హదీసుల విషయంలో అతను అసత్యం పలకటం నిరూపణ కాకపోతే అతను పేర్కొనే హదీస్ మత్రూక్ అనబడుతుంది.

7. మున్కర్ : ఎవరైనా హదీస్‌కు పేర్కొనేవాడు వెఱ్ఱిగలవాడు లేదా హదీసులను కల్పించి పలికేవాడైతే అతను పేర్కొనే హదీస్ మున్కర్ అవుతుంది.